విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 14, మే -2025 4 పేజీలు



నేడు మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రజల సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం :సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ

విశాలాంధ్ర - కందుకూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నేల 14 బుధవారం 10 గంటల 30 నిమిషాలకుకందుకూరు మండలంలోని అన్ని వర్గాల అన్ని సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తెలిపారు కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రజలందరూ తమ సమస్యల పరిష్కారానికి హాజరై వివరాలు అందించాలని సబ్ కలెక్టర్ సూచించారు

గరళ కంఠుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

ఒకే రోజు ఐదు వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఎంతో ఉన్నత ఆశయంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన విపిఆర్ అమృత ధారవాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం జాతరను తలపిస్తోంది.ఒకే రోజు ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభిం చేందుకు శ్రీకారం చుట్టిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ఉదయగిరి మండలం వెంక ట్రావుపల్లిలో విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభించారు.మెట్ట ప్రాంతాల్లో ప్రజల దాహార్తినితీర్చుతూ అండగా నిలుస్తున్నారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా విపిఆర్అమృత ధార వాటర్ ప్లాంట్ నురిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభిం చారు. మోటార్ బటన్ నొక్కి మంచినీటిని సరఫరాచేశారు. కొళాయిల వద్ద, మహిళలకుబిందేలతో నీటిని అందించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయ గిరి నియోజకవర్గం అంటే నాకు అమితమైన ప్రేమ అని తెలిపారు. ఈ నియోజకవర్గ నుండే మొట్టమొదటిసారి విపిఆర్అమృతధారను ప్రారంభిం చానన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 170 వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశానని తెలిపారు. నియోజకవర్గంలో వెంకట్రావుపల్లి తో 32 వాటర్ ప్లాంట్స్ పూర్తయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని రానున్న రోజుల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు వస్తాయని తెలిపారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ అడిగిందే తనువుగా వి పి ఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లను అందిస్తున్నారన్నారు.

గరళ కంఠుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా 8 వాటర్ ప్లాంట్లను వేమిరెడ్డి ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు అదనంగా మరో ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియో జకవర్గంలో అధికంగా ఫ్లోరైడ్ సమస్య ఉందని దీనిని అధిగమిం చాలంటే సోమశిల జలాల ద్వారా ఇంటింటికీ కొళాయి అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్

2

రాష్ట్రంలో మరో16 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాదం

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో మరో16 ప్రముఖ ఆలయాల్లో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని అమలు చేయ నున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల దేవాదాయశాఖపై ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశం వివరాలు, సీఎం ఆదేశాల మేరకు దేవాదాయశాఖలో అమలుచేస్తున్న కార్య క్రమాలను మంత్రి వివరించారు. ఆల యాల్లో అన్న ప్రసాదం పూర్తిస్థాయిలో జరగాలని, రోజు వారీగా మెనూ తయారు చేయా లని, పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని, భక్తులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రి ఆదేశించారని చెప్పారు. రాష్ట్రం లో ఉన్న ప్రధానమైన ఏడు ఆల యాలలో అన్న ప్రసాదం విత రణ ఇప్పటికే జరుగుతుం దని,మరో 16 ప్రముఖ దేవాలయాలలో కూడా అన్న ప్రసాదం

2

త్వరలో ప్రెస్‌క్లబ్‌కు శంకుస్థాపన

రాజకీయ చదరంగంలో భాగమే పైలాన్ విధ్వంసం

నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులకు అభినందనలు

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-కావలి : ప్రెస్ విలువలను దిగజార్చిన రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా త్వరలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో, తెలుగుదేశం, జన సేన, బిజెపీ నాయకుల సమక్షంలో, జిల్లా ప్రెస్ సంబం ధించినటువంటి యూనియన్ ప్రెసిడెంట్ల అందరినీ కూడా కావలికి ఆహ్వానించి కావలిలో ఉన్నటువంటి ఆందరి రిపోర్టర్ల సమక్షంలో కావలిలో ప్రెస్‌క్లబ్‌కి శంకుస్థాపన చేస్తామని కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విల కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

సమాజంలో ఉండేటువంటి సమస్యలను ఎలుగేత్తి చాటి ప్రజలను చైతన్య పరిచేటువంటి ప్రెస్ పేరు చెప్పి 2020 ఏప్రిల్ 11వ తేదీ అర్ధరాత్రి ప్రెస్ కి ఒక కళంకాన్ని తెచ్చి, ప్రెస్ ముసుగులో కొంతమంది చేసి నటువంటి దురాఘతానికి పైలాన్ ప్రాజెక్టుకు సంబం ధించినటువంటి స్తూపాన్ని కూల్చిన ముద్దా యలను అరెస్ట్ చేసిన కావలి పోలీసు వారిని, జిల్లా ఎస్పీ ని అభినందిస్తు న్నామన్నారు. కావలి ప్రెస్ ప్రతినిధులు ఎవ్వరు కూడా పొరపాటు

2

అనపగుంట పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం వైకుంఠపురంలోని అనపగుంట పూడికతీత పనులను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనపగుంట లోకి మురుగునీరు చేరకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూడికతీత పనులు వలన సమీపంలోని బావుల నీరు కూడా కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రజలు, అధికారులు అందరి సూచ నలతో అనపగుంటకు ఒక కొత్త రూపం తీసుకువస్తామని తెలిపారు. డ్రైనేజీ మళ్లింపు, అనపగుంట సుందరీకరణపై అధికారులకు సూచనలు చేశారు.

ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు:బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను, చట్టాలను కాలరాస్తుందని, మన కార్మిక హక్కులను కాపాడుకునేందుకు మే 20వ తేదిన దేశవ్యాప్త సమ్మెను ఏఐటీయూసీ, సిఐటియు పిలుపు నిచ్చిందని దానిని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ పిలుపునిచ్చారు. కందుకూరు పట్టణంలో ఎన్ జిఓ హోంలో ఏఐటీయూసీ నియోజక వర్గ అధ్యక్షులు కె.మురళి, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్‌కె సల్మా అధ్యక్షతన ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వ ర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల స్వాతంత్ర్యాన్ని లాక్కునే ప్రయత్నం చేస్తుందని మనం పోరాటం చేయకపోతే మన కార్మికులు ఎంతో నష్టపోతామని ఆయన అన్నారు. మరో ముఖ్య అతిథి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ

2

కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదు పాయాల శాఖ మంత్రిబీసీజనార్ధన్రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా నామినేటేట్ పదవులు పొందిన పలువురు నేతలు. మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించిన ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు ఛైర్మన్ డా. జెడ్ శివప్రసాద్, ఏపీ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ మలేపాటి సుబ్బానాయుడు. ఈ సందర్భంగా నూతనంగా నామినేటెడ్ పదవులు పొందిన పార్టీ నేతలను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితమ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్న మంత్రితమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకుని,పార్టీ, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పనిచేయాలని నేతలకు మంత్రి సూచించారు.

గరళ కంఠుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, బిజెపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు ఎల్ పి రమణారెడ్డి తుమ్మల కిరణ్ కుమార్ ఎస్ కే రియాజ్ సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి సత్తెనపల్లి శ్రీ రాములు బొజ్జ నరసింహులు నల్ల పోగు రాజా జనసేన రవీంద్రబాబు బిజెపి నాయకులు నారాయణరెడ్డి వెంకటస్వామి ఎంపీటీసీ సభ్యులు ప్రకాష్ గానుగపెంట ఓబుల్ రెడ్డి బాలకృష్ణారెడ్డి టిడిపి నాయకులు రామలక్ష్మణులు,తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొండాపురం మండలం భీమవరప్పాడులో విపిఆర్ అమృత ధార ను ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంగళవారం కొండాపురం మండలం భీమవరప్పాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ చేసి ప్లాంట్ ను ప్రారంభించారు. మహిళలకు బిందెలతో అమృత ధార వాటర్ ను అందజేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సులభమని, వాటి మెయింటెనెన్స్ చేయడం చాలా కష్టమన్నారు. దానికోసం ఒక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటికే పరిమితమైన దివ్యాంగులు జనజీవనంలో తిరుగుతున్నారన్నారు. పేదలను ఆదుకునేందుకు నేనెప్పుడూ ముందుంటానని తెలియజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ సమస్యను అధిగమించేందుకు వి పి ఆర్ అమృత దార వాటర్ ప్లాంట్ ఒక ఆయుధం అన్నారు. అడగంగానే అన్ని ఇస్తున్న శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం జలదంకి మండలం చిన క్రాక గ్రామంలో వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వి పి ఆర్ అమృత దార వాటర్ ప్లాంట్ ను ఉదయగిరి శాసనసభ్యులు ఉదయగిరి కాకర్ల సురేష్ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిచేతులమీదుగాప్రారంభించారు. మంగళవారం మధ్యాహ్నం రిబ్బన్ కటింగ్ చేసి వి పి ఆర్ అమృత దార వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే కాకర్ల ఎంపీ వేమిరెడ్డి ప్రారంభించారు. అమృతధార వాటర్ ను బిందెలతో మహిళలకు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ పులిగుంట మధు మోహన్ రెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు ఉదయగిరి బిజెపిఇంచార్జ్ కదిరిరంగారావుతదితరులు పాల్గొన్నారు.

త్వరలో ప్రెస్‌క్లబ్‌కు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

చేసేటువంటి వ్యక్తులు కాదని, ప్రెస్ ముసుగులో కొంతమందిని ప్రలోభ పెట్టి రాజకీయ నాయకులు చేసిన రాజకీయ చదరంగంలో పైలాన్ని కూల్చడం జరిగిందని, వారిని కనిపెట్టి మీడియా యొక్క విలువను కాపాడిన పోలీసు ఉన్నతాధికారులందరినీ కూడా అభినందిస్తున్నానని అన్నారు. నూతనంగా శంకుస్థాపన చేసే ప్రెస్ క్లబ్, నిజమైన ప్రెస్ క్లబ్ అనే విధంగా కావలిలో సంఘసేవ చేసేటువంటి అన్ని ప్రజా సంఘాలను, అన్ని పార్టీల నాయకులను, అందరి ప్రెస్ వాళ్ళని, అధికారులని ఆహ్వానించి ఒక వేదిక మీద ప్రెస్ క్లబ్ కు భూమి పూజ కార్యక్రమాన్ని దొంగచాటుగా కాకుండా, దుర్మార్గమైన పనులతో కాకుండా, అధికారుల అనుమతులతో ప్రభుత్వ స్థలంలో ప్రెస్ క్లబ్ ని కట్టించి ఇవ్వబోతున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడా ప్రెస్ వారిని గౌరవిస్తుందని, ఎప్పుడు కూడా ప్రెస్ కి అండగా ఉంటుందన్నారు. సమాచారాన్ని అందించడంలో గాని, మీరు ఇచ్చినటువంటి సూచనలను పాటించడంలో గాని, సమాజంలో ఉన్నటువంటి లోపాలని వెలుగెత్తి చాటినప్పుడు దాన్ని సాదరంగా ఆహ్వానించడంలో ఎప్పుడు కూడా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాదరంగా ఆహ్వానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు..

ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకున్న తరువాత లేబర్ కోడ్ లను రద్దు చేసి కార్మికుల నడ్డి విరిచేందుకు ప్రయత్నాలు చేస్తుందని వాటిని మన కార్మికులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నాయకులు బి సురేష్ బాబు వై ఆనంద్ మోహన్, కాకుమాను రవణమ్మ, నరసయ్య, వెంకటరత్నం, సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, జి వెంకటేశ్వర్లు, జీవిబి కుమార్, రాజేశ్వరి, అరుణ, ఆర్టీసీ నరసింహ, పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె రవి, కె బ్రహ్మయ్య, నాయకుల నరసయ్య నత్త రామారావు వద్దిమకల్ రవణమ్మ పులి నాగేశ్వరరావు ఆటో యూనియన్ నాయకులు రమేష్ మహిళా సంఘం నాయకురాలు శైలజ, ఇంద్రజ, మున్వర్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా పెంచలకోనలో వసంతోత్సవాలు,చక్రస్నానం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో మంగళవారంఉదయం స్వామి, అమ్మవార్లకు వసంతోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులపై వసంతాలు చల్లి పిదప ఆలయ కమిటీ సభ్యులు కుటుంబాలతో కలసి, దేవదాయశా ఖాధికారులు,అర్చకులు, వేదపండితులు,రంగులు పూసుకుంటూ, వసంతాలు పోసుకున్నారు. అనంతరం డప్పులు, మోగిస్తూ, నృత్యం చేస్తూ పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. పుష్కరిణిలో శ్రీవారి చక్ర స్నానం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీవారి శ్రీచక్రాన్ని ఆలయ అర్చకులు మూడుసార్లు నీళ్లలో ముంచి తాము మునుగు తూ ఆధికారులు,భక్తులు చక్రస్నానాన్ని నిర్వహించారు. అశ్వవాహనంపై స్వామి వారుమంగళవారం రాత్రి నృసింహుడు దేవేరులతో కలిసి స్వామివారు కోనేరులో తెప్పపై మూడు సార్లు విహరించారు. అశ్వ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చా రు. అనంతరం ఆలయంలో గరుత్మంతుడి చిత్రపటాన్ని దించి ధ్వజావ రోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఘనంగా పూర్ణాహుతి బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచి నిర్వహించే హెూమాల్లో రాత్రి పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వ హించారు. పూర్ణ హుతిలో పాల్గొంటే బ్రహ్మోత్సవాల్లో అన్ని రోజులు పుణ్య ఫలం వస్తుందనిభక్తులనమ్మకం. చివరి రోజైన బుధవారం రాత్రి గోను పల్లిలో ఉత్సవం జరగనుంది.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామివార్లను దర్శించుకున్న ఎస్పీ కృష్ణ కాంత్

పెంచలకోనలోని శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహస్వామి ఆదిలక్ష్మి, చెంచు లక్ష్మి,ఆంజనేయ స్వామి వార్లను మంగళవారం జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ కుటుంబ సభ్యులతో కలసిదర్శిం చుకున్నారు. ఎస్పీ,కుటుంబసభ్యులకు ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివా సుల రెడ్డి,ఉత్సవ కమిటీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి,సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్, తోటా కిష్టయ్య ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి, సీతారామయ్య స్వామి, ఆర్చకులు,

స్వాగతం పలి కారు. అనంతరం స్వామి, అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దర్శనానం తరం ఎస్పీ కుటుంబ సభ్యులకు స్వామి వారి నిత్యా కళ్యాణ మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆయన వెంట ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్, ఆత్మకూరు సీఐ గంగా ధర్,రాపూరు,మర్రిపాడు ఎస్సైలు వెంకట రాజేష్,కాసుల శ్రీనివాసరావు,సోమశిల ఎస్సై అనూష ఉన్నారు.

16 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాదం

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు చర్యలు చేపడ్తున్నట్లు మంత్రి చెప్పారు. అన్న ప్రసాదం వితరణ కోసం ఎంత ఖర్చవుతుందనే వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఒకటి రెండురోజులు మాత్రమే తెరిచే ఆలయాలు కొన్ని వున్నాయని, అందులో కందుకూరు సమీపంలోని మాలకొండ లక్ష్మీనరసింహా ఆలయం ఒకటిగా మంత్రి చెప్పారు. మాలకొండలో ఇప్పటికే ప్రతి శనివారం అన్నదానం అందిస్తున్నప్పటికీ ఇకనుంచి ఒక ప్రత్యేక కార్యక్రమంగా అన్న ప్రసాదాన్ని భక్తులకు అందిస్తామని మంత్రి చెప్పారు.ప్రతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు ఆగమపండితుల ఆధ్వర్యంలోనే జరగాలని ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉండకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు అన్ని ఆలయాల్లో ఆగమ పండితుల నిర్ణయాల మేరకు పూజాకైంకర్యాలు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు రకాల దేవాలయాలు ఉన్నాయని, ఆలయాలకు వచ్చేటు వంటి వార్షిక ఆదాయమును బట్టి ఆలయాలు విడివిడిగా విభజించడం జరిగిందన్నారు.6ఏ కేటగిరీలో ఉన్న 169 ఆలయాల్లో ఆ ఆలయాల్లో ఉన్నటువంటి ఆదాయ వనరులను బట్టి, కొంచెం ఆదాయం వనరులు అధికంగా ఉన్న 22 ఆలయాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలు జరపాలనిముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భక్తుల భద్రత కోసం ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారని,ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఆనం చెప్పారు.ప్రతి ఆలయంలో ఆధ్యాత్మికత భావన ఉట్టిపడేలా అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు ఆలయాల్లో శాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలు జరిగేలా, ప్రతిరోజూ తెల్లవారు జామునుంచే ఆలయాల్లో ఓంకారనాదం, మంత్రోచ్చరణలు వినిపించేలా, ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేసేలా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. ప్రముఖ శక్తిపీఠం, జ్యోతిర్లింగమైన శ్రీశైలం ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని, ఈ ప్రముఖ శైవ క్షేత్రం వచ్చేటువంటి భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, అలాగే శ్రీశైలం దేవస్థాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. శ్రీశైలంలో అటవీశాఖకు, దేవాదాయ శాఖకు మధ్య భూసమస్యల పరిష్కారంకోసం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అతి త్వరలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం శ్రీశైలం దేవస్థానాన్ని తీర్చిదిద్దనున్నట్లు మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలు, శైవక్షేత్రాలతో పాటు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిఆదేశాలు,సూచనలు పాటిస్తూ దేవాదాయశాఖ అభివృద్ధికి చర్యలు చేపడ్తున్నామని, ప్రతి ఆలయంలోనూ భక్తులకు సంతృప్తి కరంగా దర్శన, వసతి ఏర్పాట్లు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.

నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి

బాలల హక్కులపై అవగాహన సదస్సులో మహిళా పోలీసు గుండ్ల గిరిజ

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు ,సెక్టార్ 2 సూపర్వైజర్ ఆదేశాల ప్రకారం మండల పరిధిలో నీ పందలపాడు గ్రామ సచివాలయం పరిధిలోని ఒకటవ అంగన్వాడి కేంద్రం లో కిషోరి వికాసంలో భాగంగా బాలల హక్కులు , ఫోక్స్ చట్టం పైఅవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది.ఇందుల్ భాగంగా మహిళా పోలీసు గుండ్ల గిరిజ మాట్లాడుతూ గ్రామ సచివాలయం పరిధిలోని పిల్లలకు వారి హక్కుల గురించి వివరించారు.మానవ జీవితంలో బాల్యం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నది.బాలల భౌతిక, సామాజిక అభివృద్ధికి తోడ్పాటు కి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం వారికి ప్రత్యేక మైన హక్కులను కల్పించిందన్నారు. దేశం లోని బాలలు అందరూ అసమానతలు లేకుండా జీవించాలని అందు కోసం అందరూ కృషి చేయాలని కోరారు.పిల్లలకుజీవించే హక్కు. రక్షణ హక్కు ఉన్నతి , అభివృద్ధి హక్కు. భాగస్వామ్య హక్కుఉంటాయని దీనిద్వారా పిల్లలు స్వేచ్ఛగా జీవించ వచ్చునని తెలిపారు. పిల్లలకు ఏ విధమైన ఇబ్బంది జరిగిన 1098 నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.అంతేకాకుండా 2012 లో కేంద్ర ప్రభుత్వం పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించ దానికి ఫోక్స్ చట్టాన్ని అమలు లోనికి తెచ్చిందన్నారు నేటి బాలలే రేపటి పౌరులు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, బలాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మద్యం బెల్ట్ షాపు నుంచి రక్షించండి

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని వెంకటరావుపల్లిలో విపిఆర్ అమృత ద్వారా వాటర్ ప్లాంట్ ప్రారంభంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆ గ్రామ మహిళలు మద్యం బెల్ట్ షాప్ నుంచి తమను తమ కుటుంబాలను రక్షించాలని కోరారు ప్రతినిత్యం గ్రామంలో వివాదాలు చలరేగుతున్నాయని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే మండలంలో అనధికారికంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపాలని అధికారులకు ఆదేశించారు. వెంటనే అక్కడ ఉన్న అధికారులను పిలిచి ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఆదేశాలు అందుకున్న అధికారులు బెల్ట్ నిర్వహణపై ఆరా తీస్తున్నారు. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేసురేష్‌కు అభినందనలు తెలిపారు.

ఎంఎస్ఎంఇ ఛైర్మన్‌తో అళహరి సుధాకర్ భేటి

విశాలాంధ్ర-కావలి : ఎం ఎస్ ఎం ఇ ఛైర్మన్, శివశంకర్‌ని మంగళగిరి ఆఫీస్‌లో వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్ కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో కావలిలో నిర్వహించ బోతున్న ఎంటర్ప్రీనియర్షిప్ ప్రోగ్రామ్ గురించి ఎంఎస్ఎంఇ ఛైర్మన్‌తో చర్చించారని వారు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారని ఎంటర్ప్రీనియర్స్‌గా యువతను ప్రోత్సహించి వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వపరంగా సహకారం అందించాలని ఉమ్మడి ప్రభుత్వం తరుపున నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

దివ్యాంగుల కుటుంబాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-కావలి : పారా క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 3% రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వం..దివ్యాంగుల కుటుంబాలలో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని ,పారా క్రీడాకారులకు 3 % రిజర్వేషన్ లు కల్పించి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేకంగా మూడు శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్లలో ఈ రిజర్వేషన్ తప్పనిసరిగా ఉంటుందని రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి వి. రామస్వామి, జిల్లా ప్రెసిడెంట్ టి.సి. మాల్యాద్రి నాయుడు, సెక్రటరీ యాదగిరి స్వచ్ఛందల సంస్థల గౌరవం అద్యక్షుడు ఖాధర్ బాషా స్పష్టం చేశారు. మంగళవారం కావలి పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ. దివ్యాంగుల హక్కులు, ప్రభుత్వ నిర్ణయాలను తెలియజేసే గోడ పత్రికను వారు ఆవిష్కరించారు. దివ్యాంగులకు ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులలో 3 % రిజర్వేషన్ కల్పించటం దివ్యాంగుల ఆర్థికాభివృద్ధికి, సామాజికంగా వారు ఎదగడానికి ఎంతగానో దోహదపడుతుందని ఇలాంటి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆంధ్రప్రదేశ్ పారా క్రీడలు అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షుడు, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోనుగంట్ల కోటేశ్వరరావు కృషి వెలకట్టలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మనోధైర్యం ను కోల్పోకుండా పారా స్పోర్ట్స్ లో పాల్గొని ర్యాంకులు సాధించాలని కోరారు. ప్రభుత్వం రాగానే దివ్యాంగులకు 4 వేల పింఛన్లు ను 6 వేలు చేసి ఆదుకుందని తెలిపారు . రాబోయే రోజుల్లో దివ్యాంగుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.దివ్యాంగుల పూర్తి స్థాయి అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వానికి వారు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగబాబు, చరిత్ర కుమార్, రామ్ తేజ్, రంగనాథ్ తదితర క్రీడాకారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద 18 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ. 19,94,427 చెక్కులను కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ. 3,78,53,633 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు కావలి నియోజకవర్గంలో పంపిణీ చేశామని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో ఎమ్మెల్యే గా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజల ముందుకు వచ్చి ప్రజా సమక్షంలోనే వివరిస్తానని తెలిపారు. ఇప్పటివరకు కావలి నియోజ వర్గం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం 558 అప్లికేషన్లని ముఖ్యమంత్రికి పంపడం జరిగిందన్నారు. ఈరోజుకి 373 అప్లికేషన్లకు సంబంధించినటువంటి అమౌంట్లు రావడం జరిగిందని తెలిపారు. కావలి నియోజక వర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయం అందించినందుకు వారికి జీవితాంతం కావలి తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతగా ఉంటుందన్నారు. చాలా మంది హాస్పిటల్ నుంచి బిల్లులు తెచ్చుకొని ఇంట్లో పెట్టుకొని ఆరు నెలలకో, ఏడు నెలలకో మా దగ్గరికి వస్తున్నారని, అలా కాకుండా హాస్పిటల్ నుంచి డిస్చార్జ్ అయిన నెల రోజుల లోపలే ఆ రిపోర్టన్నీ మాకు సబ్మిట్ చేస్తే మా కార్యాలయం నుండి ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపడం జరుగుతుందని తెలిపారు. కావలి ప్రశాంతంగా ఉండాలి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

ప్రజారక్షణవ్యవస్థ పటిష్టతకే నిఘానేత్రాలు-యస్.ఐభోజ్యా

విశాలాంధ్ర- బిట్రగుంట : నేరపరిశోధనను వేగవంతంచేసి ప్రజారక్షణ వ్యవస్థను పటిష్టంచేయడంలోభాగంగా నిఘా నేత్రాలనుఏర్పాటు చేస్తున్నట్లు బిట్రగుంటఎస్.ఐభోజ్యానాయక్ తెలిపారు. మంగళవారంబోగోలు కూడలిలోదాతలసహకారంతో ఏర్పాటు చేసిన 4 సిసి కెమెరాలను ఆయన పరిశీలించాడు. రైల్వేగేటు పడమరవైపు,విశ్వనాథరావుపేట, ముంగమూరుక్రాస్ రోడ్డుతోపాటు మండలంలోనిప్రధాన ప్రాంతాలలోకూడా సి.సీకేమేరాలుఏర్పాటుచేసేందుకుఏర్పాట్లుచేస్తున్నామన్నారు. నిఘానేత్రాలుఎర్పాటుచేయడంవలన అపరిచిత వ్యక్తులసంచారం, వాహనాలరాకపోకాలానుగుర్తించి నేరపరిశోధనలో సత్వరపురోగతి సాదించ వచ్చున్నారు.

రాపూరు ప్రభుత్వ జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్‌గా కృష్ణవేణి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ప్రభుత్వ సివికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బీ.కృష్ణవేణి బాధ్యత లు స్వీకరించారు. కృష్ణవేణినెల్లూరు డీకే కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకురాలుగా పని చేస్తూ పదోన్నతి పై రాపూరు కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీ అయ్యారు.ఆమె గతంలో రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకురాలుగా కూడా పని చేశారు.బదలీ పై వెళుతున్న ప్రిన్స్ పాల్ వేంకట్ నాయక్ లెక్చరర్లు అమెకు ఘన స్వాగతం పలికారు.

కిషోర్ వికాసంపై అవగాహన

విశాలాంధ్ర-మనుబోలు: వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు మనుబోలు మండలం లోని మడమనూరు సెక్టార్ పరిధిలోని కోమ్మలపూడి అంగన్వాడి కేంద్రం నందు కిషోర్ వికాసం పై కిషోర్ బాలికలకు మంగళవారం నిర్వహించినట్లు మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ తెలిపారు.ఈ సందర్భంగా కిషోర్ బాలికలతో, తల్లులతో ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే బాల్య వివాహాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే కిషోర్ బాలికలకు మహిళా చట్టాలపై అవగాహన అవసరమన్నారు. ఈ వయసులో వారికి గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ పై కూడా అవగాహన అవసరమన్నారు. 18 ఏళ్లు నిండకుండానే బాలికలకు వివాహం చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్న విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కిషోర్ బాలికలు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు: సీతారావమ్మ, సంతోషమ్మ, ఆయా అమరావతి పాల్గొన్నారు.

వెంకటయ్య అంత్యక్రియలకు ఆర్థిక సాయం -రాజారెడ్డి

విశాలాంధ్ర- రాపూరు: మండలం గోనుపల్లి గ్రామంలోని బొంతల సంఘంకి చెందిన చల్లం చర్ల వేంకయ్య మంగళవారం మృతి చెందాడు. వారి కుటంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని గోనుపల్లి టీడీపీ నాయకులు ఈగ రాజారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ యూనిట్ ఇంచార్జి వడ్లపల్లి సింహాద్రి టీడీపీ నాయకులు కార్యకర్త లు పాల్గొన్నారు.గోనుపల్లి గ్రామంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల అంత్యక్రియలకు దాతృత్వంతో అర్థిక సహాయం అందిస్తున్న ఈగా రాజారెడ్డి సేవలకు స్థానికులు అభి నందనలు తెలియజేసారు.

ఈతకు వెళ్ళి కనిగిరి రిజర్వాయర్‌లో మునిగి ఇద్దరు చిన్నారులు గల్లంతు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా సంగం సమీపంలో కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో ఈతకు వెళ్ళి ఒకే ఇంటికి చెందిన ఇద్దరుఅన్నదమ్ములు గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది.కోవూరుకి చెందిన చందు,నందులు సంగం లో బంధువుల ఇంటికి వచ్చి మధ్యాహ్నం సమయంలోసరదాగాఈతకువెళ్ళారు.కనిగిరి రిజర్వాయర్‌కు ఉదయమే నీరు విడుదల చేయడంతో నీరు వేగంగా వెళ్తున్నాయి. ఆ సమయంలోఇద్దరు అన్నదమ్ములు ఈతకు దిగారు.లోతు తెలియకపోవడంతోగల్లంతయ్యారు.స్థానికులు గమనించి పోలీస్ లకు సమాచారంఅందించారు.ఎస్సై రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

విశాలాంధ్ర-కావలి : సమాజంలో బాల కార్మికులు పెరుగు తున్నారని దీని కొరకు పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలకు సభ్యులు ఎం మాల కొండారెడ్డి పేర్కొన్నారు బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరినారు తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉంది ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరినారు సమాజంలో బాల బాలికలను హోటల్లో గాని ఫ్యాక్టరీలో గాని షాపుల్లో గాని పనిచేయించుకోవడం నేరమన్నారు విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.

మంచినీటి చలివేంద్రం ప్రారంభించిన బొబ్బేపల్లి

విశాలాంధ్ర-ముత్తుకూరు : డొక్కా సీతమ్మ మంచినీటి చలివేంద్రాన్ని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ నందు మంగళవారంప్రారంభించారు.
ముత్తుకూరు మండల కేంద్రంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆంధ్రుల అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరు మీద మజ్జిగ చలివేంద్రం,మంచినీటి చలివేంద్రాన్ని ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ వేసవి కాలంలో విపరీతమైన ఎండల దాహార్తికి అల్లాడిపోయే పరిస్థితి ఉందన్నారు.మండలంలో చుట్టు పక్కల కంపెనీలలో పనిచేసే కార్మికులు ఎండ సమయంలో కార్మికులు, ప్రయాణికులు రాకపోకలు జరిగే సమయంలో గుక్కెడు నీళ్లు అందించే విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో వేసవి పూర్తయ్యేంత వరకు ఈ మంచినీటి చలివేంద్రాన్ని మా సొంత నిధులతో కొనసాగిస్తామన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసుకోవాలని తెలిపారు. కూటమిలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయ కులు రహీం, వెంకటాచలం మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, చిన్న ,అఖిలేష్ గౌడ్, ఇబ్రహీమ్ జానీ బాయ్, సమత్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి నాకు ప్రత్యేకం :ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి : మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నాకు ప్రత్యేకమైన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేనాటి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని వెంకటరావుపల్లి లో వి పి ఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి స్థానిక శాసనసభ్యు లు కాకర్ల సురేష్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం అంటే నాకు అమితమైన ప్రేమ ప్రత్యేకం అని తెలిపారు. ఈ నియోజకవర్గ నుంచే మొట్టమొదటిసారి విపిఆర్ అమృతధారను కార్యక్రమమును ప్రారంభించామని తెలిపారు జిల్లా వ్యాప్తంగా 170 వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశానని తెలిపారు. నియోజకవర్గంలో వెంకట్రావుపల్లి తో 32 వాటర్ ప్లాంట్స్ పూర్తయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని రానున్న రోజుల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రము అభివృద్ధి చెందుతుందన్నారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అన్నను అడిగిందే తనువుగా వి పి ఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లను అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా 8 వాటర్ ప్లాంట్లను వేమిరెడ్డి ఏర్పాటు చేయడం చేశారన్నారు మరో ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజక వర్గంలో అధికంగా ఫ్లోరైడ్ సమస్య ఉందని దీనిని అధిగమించాలంటే సోమశిల జలాల ద్వారా ఇంటింటికీ కొళాయి అందించాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాయకులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మొదటగా తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఏఎంసి చైర్మన్ మన ఫౌండేషన్ అధినేత వెంక రెడ్డి ఆధ్వర్యంలో నాయకులకు మహిళలు యువత ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, బిజెపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు, జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, ఎల్ పి రమణారెడ్డి, తుమ్మల కిరణ్ కుమార్, ఎస్ కే రియాజ్, సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి, సత్తెనపల్లి శ్రీ రాములు, బొజ్జ నరసింహులు, నల్ల పోగు రాజా, జనసేన రవీంద్రబాబు, బిజెపి నాయకులు నారాయణరెడ్డి, వెంకటస్వామి, ఎంపీటీసీ సభ్యులు ప్రకాష్, గానుగపెంట ఓబుల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు రామలక్ష్మణులు,తదితరులు ఉన్నారు.

అచ్చెన్నాయుడును కలిసిన మాలేపాటి

విశాలాంధ్ర-కావలి : రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన కావలి నియోజకవర్గంకు చెందిన తెదేపా రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, పాడిపరిశ్రమ, పశు సంవర్ధక, సహకార, మార్కెటింగ్, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడుని కలిశారు. మంగళ వారం ఉదయం మంత్రిని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి తనపై నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా బాధ్యతలను అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన రాష్ట్ర కార్పొరేషన్ పదవిని సమర్థంగా నిర్వహించి రైతులకు సాయం అందించేలా పాటుపడతాం అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

వైస్ ప్రిన్సిపల్‌కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని పి బిఆర్ విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న ఎన్ శ్రీనాథ్ రెడ్డికి డాక్టరేట్ లభించింది. ఆప్టిమైజేషన్-బేస్డ్ పవర్- అవేర్ సెక్యూర్ రూటింగ్ ప్రోటోకాల్ ఇన్ మొబైల్ అడ్హాక్ నెట్వర్క్"అనే అంశంపై ప్రొఫెసర్ బి సత్యనారాయణ (ప్రొఫెసర్ ఎస్కే యూనివర్సిటీ, అనంత పురం)పర్యవేక్షణలో అధ్యయనం చేశారు. ఈ పరిశోధన డేటాని తక్కువ పవర్ తో వేగంగా ఒక చోట నుంచి వేరే చోటకి పంపే దానికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. కర్నూలులోని రాయ లసీమ యూనివర్సిటీ వారు ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

పేదలకు అండగా బిజెపి యువ నేత పార్టీ బలోపేతమే లక్ష్యం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల వ్యాప్తంగా పేదలకు అండగా బిజెపి యువ నేత వాసిరెడ్డి రామిరెడ్డి నిలుస్తున్నారు.ముఖ్యంగా బద్దెవోలు బెల్ట్ లో ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది ఆయన అనుచరులతో పాటు స్థానికంగా ఏ పేదవాడికైనా ఆపద వస్తే ఆపన్న హస్తం అవుతున్నారు. అదే విధంగా బిజెపి మండలంలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. బిజెపి మండల యంత్రాంగంతో కలిసి అన్ని పార్టీ కార్యక్రమాలు చేస్తూ తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. ఇటీవల జిల్లా అధిష్టానం చురుకుగా పార్టీ కార్యక్రమాలు చేస్తున్నారని అభినందనలు తెలిపినట్లు సమాచారం, అంతేకాకుండా అదే ఊపును కొనసాగించాలని మండలంలో పార్టీ మరింత బలోపేతం చేయాలని ఆదేశాలు చేసినట్లు తెలుస్తోంది. వాసిరెడ్డి రామిరెడ్డి మండలంలో ప్రత్యేక బ్రాండ్ కలిగి ఉండడంతో బిజెపి గ్రామ గ్రామాన బలోపేతం ఖాయం అని తెలుస్తుంది.పార్టీ క్యాడర్ను కలుపుకుంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ కుటుంబ ఏర్పడి సంవత్సర కాలంగా పార్టీ అధిష్టానం ఆదేశాలు పాటిస్తూ వస్తున్నారు. బిజెపి పార్టీ కూడా వాసిరెడ్డి పై ప్రత్యేక అదృష్ట పెట్టి నామినేటెడ్ పదవి కేటాయించే ఏజెంట్ లో ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా బిజెపికి మండలంలో బలమైన యువ నేత దొరకడం ఆ పార్టీకి అదృష్టంగా చెప్పవచ్చు మండలంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే తమ లక్ష్యమని రామిరెడ్డి తెలపడం విశేషం.

కిషోరివికాసం -వేసవి సెలవుల కార్యక్రమాలు

విశాలాంధ్ర -మనుబోలు: మండలంలోని కట్టువపల్లి అంగన్వాడి కేంద్రం నందు కిషోర్ బాలికల వికాస కార్యక్రమం మంగళవారం నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సిహెచ్. రమణమ్మ పాల్గొని మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశం మేరకు తల్లులకు కిశోర బాలికలకు బాల్య వివాహాల గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్రతి అమ్మాయి అబ్బాయి చదువుకోవాలని అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయి కు 21 సంవత్సరం వచ్చిన తరువాత మాత్రమే వివాహం చేసుకోవాలని సూచించారు. కిషోర్ బాలికలు న్యూట్రిన్ గురించి అదే విధంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున బాగా నీళ్లు తాగాలని సూచనలు చేశారు. ఏఎన్ఎం శిరీషా, అంగనవాడి కార్యకర్తలు: రమణమ్మ, కల్పన, పివి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేసిన కార్మికులు

విశాలాంధ్ర-కావలి : కావలి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాకను నిరసిస్తు ఏపి మున్సిపల్ వర్క్స్ యూనియన్ రాష్ట్ర సమితి పులుపులో బాగాంగ మే 20 న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలోకి వేళ్ళుతున్నట్లు మున్సిపల్ కార్మికులు కమీషనర్ కుమంగళవారం సమ్మె నోటీసు అందజేసిన ఏఐటియుసి మున్సిపల్ వర్క్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లి అంకయ్య ...ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం రంగ సంస్థలను పరిరక్షించాలని మున్సిపల్ కార్మికుల పెండింగ్‌లో ఉన్న 6 డిఏలు విడుదల చేయాలని మున్సిపల్ విభాగంలో ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత ప్రభుత్వంలో నియమించిన కమీటి నివేదిక అదారంగా వేతనాలు పెంచాలన్నారు మున్సిపల్ ఉద్యోగ కార్మికుల పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల ఎన్ క్యాష్ మెంట్ సత్వరం విడుదల చేయాలని స్కూల్ స్వీపర్ కు కనీస వేతనం రూ 21 వేలు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులకు కాలనీలు నిర్మించి ఇవ్వాలని కావలి మున్సిపల్ కార్మికులుగా పని చేస్తు చనిపోయిన కార్మికులకు సంబంధించిన పిఎఫ్ క్లియరెన్స్ చేసి వారి కుటుంబం సభ్యలకు ఇవ్వాలని మునిసిపల్ డైలీ కార్మికులకు మ్డుడు నెలల నుండి జీతాలు ఇవ్వాలేదని వేంటనే ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్ల్ ను రద్దు చేయాలని ధరలను నియంత్రించాలని దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ కార్మికులు కనీస వేతనాలు రూ 25 వేలు అమలుచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తు మే 20 న సమ్మెకు పిలునిచ్చారు ఈ కార్యక్రమనికి మున్సిపల్ వర్క్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి వై అదినాయణ టి వేంకటేశ్ రాజేష్ అంకయ్య తదితరులు పాల్గొన్నారు.